శ్రీ చంద్రఫామ్స్ & రిసార్ట్స్ ఇండియా లిమిటెడ్
నవ్య వీక్లీ సంయుక్త నిర్వహణ కథల పోటీలో
తృతీయ బహుమతి రూ. 5,000
పొందిన కథ

# అమ్మతల్లి...

సమ్మెట ఉమాదేవి

"సువ్వీ కస్తూరి రంగ.... సువ్వీ కావేటి రంగా... సువ్వీ రామాబిరామ..., సువ్వీలలో...." గీరగా ఉన్న గొంతే అయినా రాగం తీసి మరి ఘంటాలమ్మ పాడుతూ వడ్లు దంచుతుంటే పనులు చేసుకుంటూ ఆ వాడలోని వారంతా ముసి ముసిగా నవ్వుకుంటూ వింటున్నారు.

"ఆపినవేంది ఘంటాలమ్మ... పాడు సుశీల జానకి గిట్ల ఎనకటితీరు ఎక్కువబాడతలేరు... నువ్వుపోరాదు సీన్మలలో పాడనీకి..." నీళ్ల తొట్టిలో బిందె వంపుతూ ఎల్లమ్మ కిసుక్కున నవ్వింది.

"ఏంది! ఎటకారమ... సీన్మ పాటలుగాదు నేను బాడేటన్ని పాటలు మీకెవులకన్నా వచ్చా...? కోతపాటలు బాడత... ఊడ్పుల పాటలు బాడతా... బతుకమ్మ పాటలు బాడతా.. నా తీరు మీరెవురన్నా బాడ్తరా...."

"అయ్యో గంత కోపమెందుకు పెద్దవ్వ నువ్వు బాడకుండా ఏనాడన్నా నాట్లు ఊడ్పులు కోతలైనయ్యా....? నువ్వు బాడకుండా ఏనాడన్నా బతుకమ్మ సద్దులైనయా..? గిప్పటి ఆడిబిల్లలకు బతుకమ్మ సుట్టూ తిరగనీకి గొంతెత్తి బాడనీకి మస్తు శరమైతాంది... మైకులు బట్టుకుని మాయదారి సిన్మా పాటలు పాడమను మస్తుగ బాడ్తరు... కాలం మారి పోయింది...." రాజవ్వ పూచిక చీపురుకు తాడుకట్టి నేలమీద నాలుగైదు సరువులు సరిచింది.

"అసలు మన ఆటా పాట మన మాట మట్టిల గల్వకుండా మనమే జూసుకోవాలె.... ఒక్కొకళ్లు మస్తు పెయ్యిలు బెంచినంక బతకమ్మ సుట్టూ దిరగనీకి ఏడ చాతనైతది..? సదువులనుకుంట, కొలువులనుకుంట అందరూ సిటీల దిక్కే ఉరుకుతాండ్రాయే... అంత్రాల మీద అంత్రాలాయే... డబ్బాల డబ్బాల ఇండ్లాయే.. ఇగ ఆ డబ్బాల డబ్బాల ఇండ్లలో ఒక వాకిలూడ్సుడున్నదా... ఇల్లు అల్లుకుడున్నదా... ముగ్గులు పెట్టేదే లేదాయే... ఇగ అన్ని కరెంట్ మిషన్లైనంక ఒక దంచుడా... రుబ్బుడా... పెయ్యి అల్వకుంట పెరిగినంక ఇగ దొడ్డుగాక బక్కగైతరా యాడన్న..." ఘంటాలమ్మ దీర్ఘం తీసింది.

"ఏందవ్వో పోయి పోయి ఘంటాలమ్మతోటి పెట్టుకుంటాండ్రా ఆమె చూడు ఈ దినం కూడ కొడుకులు బిడ్డలు మనుమలు ఏమన్నదినని అని ఆమె మాత్రం దంపుడు బియ్యమే తింటది.... ఆమె వడ్లు ఆమె దంచుకుంటది... అవి రేనపండ్లు గానీ జామపండ్లు గానీ ఏ కాలంలో ఏ పండ్లు దొరికితే అవి మస్తుగ తింటది...." గోడవతల చెత్త పారబోసుకుంటూ అన్నది వెంకటమ్మ.

యాభై ఏండ్లు దాటినా నల్లగా నిగనిగలాడుతున్న సౌష్టవ శరీరం ఘంటాలమ్మది... కాస్త బొంగురుగా ఉన్న స్వరం ఘల్లుమల్లుమని కడియాల మోతలు ఆమెను ఇతరులకన్నా ప్రత్యేకంగా నిలబెడతాయి... దగ్గరదగ్గరగా ఉన్న పెంకుటిళ్ల ఆవరణ అది. అందరూ ఎవరిండ్లలో వారు ఉండి పనులు చేసుకుంటున్నా అందరూ అందరికీ కనిపిస్తూనే ఉంటారు. ఒకరి మాటలు స్పష్టంగా వినిపించటానికి కాస్త పెద్దగా మాట్లాడుకుంటారు.

"ఇంతకీ ఘంటాలమ్మ సేత్తో దంచుతాందా కాళ్లతో దంచుతాందా... కాళ్ల కడియాలు ఘల్లుఘల్లుమంటున్నాయి..." రాజవ్వ అన్నది. ఆ మాటకి చేతుల్లో పనులు వదిలేసి అందరూ ఘంటాలమ్మ చుట్టూ చేరి ఒకరికొకరు పోటీపడుతూ ఘంటాలమ్మతో మేళమాడసాగారు.

మామిడి చిగురు రంగు చీరకు ఆకుపచ్చ రంగు అంచున్న నూలు చీరను గోచీ పోసుకుని కట్టుకొని ఉంది ఘంటాలమ్మ... చెవులకు వెడల్పాటి ఏడు రాళ్ల దిద్దులు ముక్కుకు వంటిరాయి ముక్కుపుడుక ఎండకు మెరిసిపోతున్నాయి... చేతికున్న గాజులకన్నా కాళ్లకున్న మందపాటి కడియాలు చేసే శబ్దమే ఎక్కువ.

"గింతలావు కడియాలు బెట్టుకుంటవనేనా... నిన్ను ఘంటాలమ్మ అంటారు....?" ఎల్లమ్మ అడిగింది.

"అయ్యో నీకింక దెల్వదా వదినే పెద్దమ్మ పేరు ఘంటాలమ్మనేగాదు... ఘంటాల పకీరమ్మ" వెంకటమ్మ అనగానే అందరూ ఆసక్తిగా ఘంటాలమ్మ వంక చూశారు. దంచుతున్న రోకలిని గోడకు ఆనించి ఘంటాలమ్మ చెప్పడం మొదలు పెట్టింది....

"అవునవ్వా... నాకంటే ముందుగాల్ల మా అమ్మకు ముగ్గురు పిల్లలు పుట్టి పోయింద్రంటా..."

బిలబిలమంటూ ఘంటాలమ్మ మనువళ్లు, మనవరాళ్లు వచ్చి ఆమె చుట్టూ చేరి ఆసక్తిగా వినసాగారు. ఘంటాలమ్మ కొనసాగింది..

"అయ్యో! ఏములాడ రాజన్నకే మొక్కింద్రా... యాదగిరి నర్సన్నకే మొక్కింద్రా... ఏడుకొండల ఎంకటేసుడికే మొక్కింద్రా... పూజలంటే పూజలు గాదు నోములంటే నోములు గాదు ఒక దండం గాదు... ఒక దస్కం గాదు... గుళ్లపొంటి ఏమి తిరిగినా తిరిగింద్రంటా... సాములకు, బాబాలకు ఏమి మొక్కినా మొక్కింద్రంటా.. ఈళ్లు గిట్ల దినాం మొక్కులు మీద మొక్కులు ఉపాసాల మీద ఉపాసాలు ఉంటావుంటే ఒకనాడు దేవుడే బంపినట్లు ఘంట కొట్టుకుంట నెమలి పించం బట్టుకొని ఒక ఫకీర్ సాబు వచ్చిండంటా... మా అమ్మకు నాయినకు తాయత్తులు గట్టి ఇల్లంతా ధూపమేసిండంటా... మా అమ్మ నాయినా ఆయన గిట్ల

మంచిగ భోజనం పెట్టి కాళ్ళు మొక్కిండ్రంటా... గంతే నెలకో రెండు నెల్లకో మా అమ్మ నీళ్ళాడిందంటా...''

''అయినంకేమైంది''... మనవడు మల్లేషం ఆత్రంగా అడిగాడు.

''ఇంకేమైతదిరా... పదినెల్లకు నేను పుట్టినా... మా నాయినేమో ఆడిబిల్లకు ఫకీర్ అని పేరెట్లా పెట్టాలని గుంజున బడ్డడంట... గానీ మా అమ్మ మాత్రం పిల్ల పేరు బరాబర్ ఘంటల ఫకీరే అన్నదంట... సిన పుడు నన్నందరూ ఫకీరా... అని పిల్చేటోళ్లు ఎరు కేనా.....?. లగ్గమైనంక అత్తగారోళ్ళు ఘంటాలమ్మ అని బిల్వబట్టిండ్రు....'' ముసిముసినవ్వులు నవ్వుతూ చెప్పింది ఘంటాలమ్మ.

''గది సరే.... కాళ్ళకు గజ్జలు అందరుబెడతరు... సన్నసన్న కడియాలేస్తరు.. నీకేంది మీ అత్తగారు... ఆస్తంత కరగదీసి కడియాలు చేసి పెట్టిందా ఏంది..'' రాజవ్వ నవ్వింది...

''అవ్ గది సుత కొంత నిజమే... మా మామ మస్తు కల్లు తాగుతుండేటోడు... ఇంట్ల ఏది గనబడితే గది అమ్మేసి తాగేటోడంటా... మా అత్తకు వాళ్ళ పుట్టింటోళ్లు ఇచ్చిన ఎండి గ్లాసులు ఎండి సామాన్లు అన్ని మాయమైతున్నయని ఆయన తిక్క అణచా ల్నని ఒగనాడు కంసాలోడి దగ్గరకు బోయి అన్నీ కర గదీసి రెండు కడియాలు చేపించుకొని కాళ్ళకు ఏసు కొని తిరిగిందంటా... నా పాణం బోయినగానీ గియి మాత్రం తియనని చెప్పిందంటా...'' పకాపక నవ్వింది ఘంటాలమ్మ... చుట్టూ చేరిన వాళ్ళంతా పగలబడి నవ్వారు.

''ఒకనాడు నన్ను బిల్చి బిడ్డా...! బరువు మొయ్యలే కపోతున్న... అవుసరాన్కి బనికొస్తే ఏమనిపియ్యదు బిడ్డా...! తాగుడికి ఆస్తంతా ఆగమైపోతంటే పాణం కల కలా మంటది బిడ్డా... తాగి తాగి మీ మామ అర్థంత రంగా బోయిండు నా కొడుకు మంచోడు... నిన్ను ముంచేటోడు గాదు బతికున్నంత కాలం నువ్వు గీ కడి యాలు కాళ్ళ నుంచి తీసే అవసరమే రాదు... బిడ్డా... అని నా కాళ్ళకు గీ కడియాలు తొడిగింది... మా అత్తకు నేనంటే ఎంత పావురమో...''

''అవ్ మరీ చిన్న కడియాలు తొడిగిందా మరి...'' వెంకటమ్మ అన్నది.

''కడియాలని గాదు ఎంకటమ్మ... పద్నాలుగేళ్ళకే నాకు పెళ్ళి జేసిండ్రు.... నన్ను వొగ కోడలెక్క సూడలే... బిడ్డలెక్కనే చూసుకున్నది... పురుళ్ళనీ... పుణ్యాలనీ అన్నీ గామె చేతులమీదనే అయినయి. బతికున్నంత కాలం బాధలుబడ్డదే గానీ ఎవరినీ గింతంత బాధపెట్టలే...'' ఘంటాలమ్మ కొంగుతో కళ్లు తుడుచుకుంది.

''అవ్ మీ అత్త సారవ్వ గురించి మాకెందుకు తెల్వదు మా దొడ్డ తల్లి అందరూ ఎప్పుడూ సెప్పుకుం టనే ఉంటరు.. ఇగ బోతం ఘంటాలమ్మ.. గొడ్లు ఇండ్లు జేరినయి...'' అందరూ నిష్క్రమించారు.

''అరే పోయి కాళ్ళు సేతులు గడుక్కొని ఇగ బొక్కులు దీసి సదువుకోపొండ్రి...'' పిల్లలను కసి రింది ఘంటాలమ్మ.

''బొక్కులు గాదు నాయినమ్మ బుక్స్....'' మన వడు సరిచేసాడు.

ఇంతలో నారాయణ పరుగులు తీస్తూ వచ్చాడు...

## వెంటాడిన లేగదూడ అరుపులు



ప్రస్తుతం ఖమ్మం జిల్లా టేకు లపల్లిలోని ముత్యాలపాడు ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచ ర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. నాలుగేళ్లపాటు ఖమ్మంలోని ఓ టీవీ చానల్‌లో న్యూస్ రీడర్‌గా పనిచేశాను. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నందున వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్‌గా వచ్చిన అవకాశాలను వదులుకోవాల్సి వచ్చింది. వ్యాఖ్యానం, సాహిత్య పఠనం, లలిత సంగీతం అభిమాన విషయాలు. 1991నుంచి అడపాదడపా ఓ పాతిక కథలు ప్రచురితమయ్యి, కొన్నిటికి బహుమతులు లభించాయి.

ఇంటికి తిరిగి రాని గేదె కోసం ఓ కుటుంబం పడ్డ మనోవేదన ప్రత్యక్షంగా చూసాను. ఆ లేగ దూడ అరుపులు చాలా రోజులు నన్ను వెంటాడి ఈ కథను రాయమని ప్రేరేపించాయి. 'అమ్మ తల్లి' కథకు బహుమతి ఇచ్చి ప్రోత్సహించిన నవ్య పత్రికకు, నిర్వాహకులకు, న్యాయ నిర్ణేత లకు ధన్యవాదాలు.


**-సమ్మెట ఉమాదేవి**
**ఆర్ఆర్‌సి రెసిడెన్సీ**
**ఫ్లాట్ నెం 101, హెచ్ఐజి 396**
**మెగ్నా సెంటర్, కెపిహెచ్‌బి కాలనీ**
**హైదరాబాద్ - 72**
**9849406722**


''ఘంటాలమ్మవ్వ బర్లన్నీ దోలుకొచ్చినా... ల్యాగ దూడను గూడ దోలుకొచ్చినా...'' నసుగుతున్నాడు నారాయణ.

''మరీ కొత్తగ్గొన్న ఆవేమైందిరా..?'' ఘంటాలమ్మ కంగారు కంగారుగా అన్నది.

లేగదూడను తాడందుకొని కొయ్యకు కట్టే సింది.

''ఏడకి బో యిందో అవ్వా... ఎంత లెంకినా దొర కలే...'' ఏడుపు మొఖంతో నారాయణ చెప్పుకొన్నాడు.

''ఏందిరా వారీ తిక్కలేశాలేస్తున్నావా...? నీకు ఒకటికి పదిసార్లు జెప్పి పంపినా... అది కొత్తావు ఎంటెంటే ఉండమన్న..? ఏ సిన్మా పాటలు పాడు కుంట ఏడేడ తిరిగినవో...'' కస్సుమంది ఘంటా లమ్మ.

దూడ అంబా... అంబా... అని అరుస్తుంటే ఘంటాలమ్మ గుండె తరుక్కుపోయింది... నారాయ ణను నోటికి వచ్చినట్లు తిడుతూ కంగారుగా అటు ఇటు ఆరాటంగా తిరగసాగింది. ఘంటాలమ్మ కడి యాల చప్పుడుకు నారాయణ అదిరిపడుతున్నాడు.

''నీ కాల్మొక్కుత బాంచెన్... నీ మీద వొట్టవ్వా నేనేడతిరిగలే... దాని ఎనకెనకనే ఉన్నా... ఎప్పుడు దారి తప్పిందో తెలియదు.. నేనే మస్తు పరేషాన్ అయినా నిజమవ్వా...'' నారాయణ ఏడ్చినంత పని చేసాడు.

''మరిగాడ్నే ఉండి ఎతకకుండా ఎందుకు ఉరికొ చ్చినవ్...''

''మస్తు సేపు ఎత్తికిన్నవ్వా... అదేమో దొరకక పాయే... గీ బర్రెలన్నీ ఆగంగాబట్టే.... ఒక దిక్కేమో... పొద్దుపోతందాయే... ఎవరి బర్లు వాళ్లకు అప్పజెప్ప కుంటే ఊర్లోళ్లు ఊరుకుంటరా... ఏం జేతు బాంచెన్... మస్తు గాలించినా'' వణికిపోతు నారాయణ చెప్పుకు న్నాడు.


''మంచిగజేసినవు తీయి కోడలు పుస్తేలతా డమ్మి... ఆడీడ అప్పు తీసుకొచ్చి కొనుకొచ్చిండు... నాకొడుకు రెండు బర్రెలతోని ఇల్లెల్లతలేదని ఆందాని లేకుంటే ఇల్లు ఆగమైపోతదనీ పొల్ల పాపం నోరు మూసుకొని ఇచ్చింది.. ఆపతికి ఆదుకోని బంగారం ఏం బంగారం అన్నది బిడ్డ... అది గిట్ల కండ్లబడ కుంటే నా కొడుకెంత పరేషానైతడో ఎరుకేనారా...'' ఘంటాలమ్మ కళవలపడిపోతున్నది.

ఒక పక్క నారాయణను తిడుతూనే చుట్టుపక్కల వాళ్ళను పిలిచి నలుగురిని నాలుగు వైపులకు ఆవును వెతకమని పురమాయించింది. కొత్తావు ఇంటికి రాలే దని తెలిసిన రాముడు లబలబలాడుతూ చెట్లెంట పుట్లెంట తిరిగి తిరిగి కాళ్ళీడ్చుకుంటూ వచ్చాడు. ఇంటికేమైనా వచ్చిందేమోనని ఆశపడ్డాడు. ఆవురాలే దని తెలిసి మళ్ళీ వెతకడానికి వెళ్లాడు. ఏడు ఎనిమి దైంది. ఎనిమిది తొమ్మిదైంది... అంబా.... అంబా... అంటూ లేగదూడ అరుస్తూనే ఉంది...

''అమ్మా... పాపం తల్లి కోసం సూడమ్మ ఎట్లా అరుస్తుందో....'' రాములు దిగులుగా అన్నాడు.

''ఏడికిపోతది కొడుకా...రెండు దినాలసంది వస్తున్న తోవ్వనే గదా... దాని లేగ దూడ కోసం అదెట్లనా వస్తది... నువ్వు బోయి ఒగముద్ద అన్నం దిను... రాజేశ్వరి నీ కోసం పరే షానైతంది...''

''అమ్మా లేగదూడ కుడితి గూడ




తాగలేే... తల్లి పాలిడ్వని పసికూన సూడమ్మా... అంబా... అంబా.. ఎట్లా అరుస్తుందో...'' రాముడికి దుఃఖం ఆగలేదు.

ఏమి చేయాలో ఘంటాలమ్మకు పాలుపోలేదు.. అంతలో ''అమ్మా ఉండు ఇప్పుడే వస్త దేవుడి ముందు డబ్బీలోనుంచి పైసలు తీసుకుని వీధిలోకి ఒక్క పరుగునా వెళ్ళాడు. అరగంటకల్లా వచ్చి లోపలికి వెళ్ళి ''రాజేశ్వరి గా పాలగిన్నె గిట్లదే...'' అంటూ తాను తెచ్చిన పొట్లాం విప్పాడు. అందులో పాల సీసా పాలపీక బయటకు తీశాడు. అరబిందెడు నీళ్ళలో ఆ సీసా కడిగి అందులో పాలు పోశాడు. కొవ్వొత్తి వెలిగించి పిన్నీసును కాల్చి పాలపీకకు పెద్ద

''పిచ్చి బడ్డు... సూడు నీకోసం ఏమి తెచ్చినో...'' ఆప్యాయంగా దాని వెన్ను నిమిరి దాని నోటికి పాల సీసా అందించాడు. లేగదూడ అది అందుకోవడానికి ఎంత మాత్రం సిద్దంగా లేదు. అది ''అంబా... అంబా...'' అని అరుస్తూనే ఉంది... రాముడి కడుపులో దేవినట్లై కళ్ళమ్మట నీళ్ళొచ్చాయి...

''అరె లచ్చన్నా... మీ అమ్మను తీసుకొస్తా గానీ ఇప్పటికి పాలు తాగరా..'' బలవంతంగా దూడ నోట్లో పాలపీక పెట్టాడు.

దానికి తాగరాక దవడలనుంచి సగం పాలు కారిపోయాయి. దూడ ముఖం విదిలిస్తున్నకొద్దీ రాముడు పంతంగా తాగించసాగాడు.





రంధ్రం చేశాడు. దీపం బుడ్డి పట్టుకొని ఆత్రంగా దూడదగ్గర కెళ్ళాడు.

''అంబా... అంబా...'' అంటూ అరుస్తూ దూడ కట్లు తెంపుకోవడానికి ప్రయత్నిస్తున్నది.

అంతలో ఘల్లుఘల్లుమంటూ నడుస్తూ ఘంటాలమ్మ వచ్చింది... ''నన్ను బిల్వొచ్చుగా... రాముడు...! గట్లనా పట్టేది పాలు'' అంటూ ఒడుపుగా పాలసీసాను కాస్తా ఏటవాలుగా పెట్టి పట్టించింది. ఎంత కారిపోయాయో... ఏ కాస్త తాగిందో.. ఓ పదినిమిషాలు గడిచాయో లేదో మళ్ళీ ''అంబా... అంబా...'' అంటూ అరవసాగింది... కట్లు తెంచుకోవడానికి గింజుకోసాగింది. రాముడు దుఃఖపడుతూ అక్కడే ఉండి దీనంగా లేగదూడ వంక చూస్తూ నిల్చున్నాడు.

''ఈ కొట్టంలో దోమలు కుట్టించుకుంటా.. దాన్దిక్కు ఎంతసేపని జూస్తవు గానీ దా కొడుకా... వచ్చి ఒగ బుక్క అన్నం తిను...'' కొడుకు చేయి పట్టుకొని లోనికి తీసుకెళ్ళింది.

కాళ్ళు చేతులు కడుకొచ్చిన అత్తకూ, భర్తకూ అన్నం కంచాలు ముందు పెట్టి తాను తినసాగింది రాజేశ్వరి. కానీ లేగదూడ అలా ''అంబా... అంబా...'' అని దీనంగా అరుస్తుంటే రాముడికే కాదు ఎవ్వరికీ అన్నం తినబుద్ధి కావడం లేదు.

నిజానికి రాముడు చాలా సరదా మనిషి. రోజు భోజనాల దగ్గర రకరకాల కబుర్లు చెబుతూ అందర్నీ నవ్విస్తుంటాడు. కానీ ఇవ్వాళ్ళ వాతావరణం అలా లేదు. ఆలస్యంగా అన్నాలు తిని పిల్లలెప్పుడో నిద్దుర పోయారు.

''అమ్మా తిరుపతొస్తానని రెండేళ్ళ క్రితం మొక్కుకున్నా... గీ దినం వరకు బోలే గా ఎంకటేశ్వరుడికి నా మీద కోపం వచ్చినట్లుంది.. కష్టం జేసిన సొమ్ము కట్టుకున్న పెల్లాం సొమ్ము కలగలిపి కొన్న పెయ్యను కండ్ల

వడకుండా జేసిండు..'' కళ్ళ వెంట బొటబొటా నీళ్ళు కారాయి రాముడికి.

''ఏందిరా వారీ పిస్సోని తీరుగా ఏడుస్తవు.. ఏడికి బోతదిరా... ఏములాడ రాజన్న సత్తెమంతుడైతే అటు తిరిగి ఇటుతిరిగి తెల్లారేకల్లా దూడ కోసం ఉర్కొస్త దిరా ఆవు..'' ఘంటాలమ్మ ధైర్యం చెప్పింది.

''నువ్వు గట్లా రంది బడకు తెల్లారికల్లా... ఆవు ఇల్లు జేరితే అమ్మతల్లికి వేడి నైవేద్యం బెడ్తనని మొక్కు కున్నా...'' రాజేశ్వరి ఓదార్చింది.

''ఆవును కొనంగనే దిట్టి కూడా తీస్తినాయే.. యాడికి బోతదిరా బిడ్డా.... అదే వస్తది తీయి... నువ్వు మనసు కష్టపెట్టుకోగాకు...'' ఘంటాలమ్మ అంటూనే ఉంది. రాముడు కంచంలోనే చేయి కడిగే శాడు. మళ్ళీ ఓ సారి పాల సీసా తీసుకెళ్ళి పాలు తాగించి వచ్చాడు.

కాళ్ళు చాపుకుని కూర్చున్న ఘంటాలమ్మ ఒళ్ళో తలపెట్టుకొని పడుకున్నాడు. రాముడు మనస్సు బాధపడ్డపుడల్లా పసివాడిలా అమ్మ ఒడి చేరడం మామూలే. అప్పుడప్పుడు అలా అమ్మ ఒళ్ళో పడు కొని ఆమె చేతి గాజులతో ఆడుకొని కాళ్ళ కడియాలు మోగిస్తూ...

''అమ్మా... అమ్మంటే సిన్మలల్లా అంజలీ దేవి లెక్కనో.... ఫండరీబాయి లెక్కనో జరీ చీర కట్టుకొని తెల్లగగొట్టాలేగానీ నువ్వేందమ్మా.. గింత నల్లంగుం టవు గింత దొడ్డు కడియాలు మాత్రం దునియాలా ఎవళ్ళకు జూడలే...'' నవ్వుతాడు.

''అబ్బో.. దునియంత దిరిగిండు పోరడు అంజలి దేవి తీరు అందంగ లేను కదా.. నల్లగొడ్తున్న కదా... మరి అమ్మా అని బిల్వకు'' అలిగినట్లు మాట్లాడు తుంది ఘంటాలమ్మ.

''అమ్మో నల్లగున్న తెల్లగున్న నువ్వు మా అమ్మ వమ్మా... నువ్వు నెత్తికిబోసుకొని ఎర్ర చీర గట్టుకొని జుట్టు ఇరబోసుకొని ఘల్లుఘల్లుమని తిరుగుతాంటే నాకు అమ్మ తల్లే యాదికొస్తది... నువ్వంటే నాకు మస్తు పావురమమ్మా...'' ముప్పై రెండేళ్ళ రాముడు అమ్మ ఒడిలో పసిపాపలా గారాలు పోతాడు.

ఇప్పుడు మూగవాడిలా పడుకొని ''అంబా... అంబా...'' అన్న అరుపులు ఆలకిస్తూ దిగులుపడిపో తున్నాడు...

బొంత పరుచుకొని రాజేశ్వరి ముడుచుకొని పడు కొని కళ్ళ నీళ్ళు నింపుకుంటున్నది. ఏ కటికోడో ఈడ్చుకు పోలేదు కదా...? అని అంతరాలలో భయపడుతున్నది.

''అమ్మా... పెద్దెంకటి ఏనాడు పశువులను కట్టే యడు గానీ కంచెదాటి చేన్లకొచ్చిందని గా మైసయ్య ఏమన్నా ఆవును కట్టేసిండంటావా..?'' అడిగాడు.


''ఈ రాత్రి తెల్లారనీ కొడుకా... అందరం జేరి ఊరంతా గాలిద్దాం... కొంచెం ఓపిక జేయి.... అన్నీ తెలుస్తయి....'' ఘంటాలమ్మ అన్నదే కాని మన స్సులో ఎన్నో ఆలోచనలు.

ఎవరు కొత్త పెయ్యలు కొన్నా కామందు కళ్ళెట్ల కుట్టుకుంటాడో.. ఘంటాలమ్మకు అనుభవాలే... రాముడికి ఆ విషయం తెలియదు అనుకుంది. అది దారి తప్పి ఎవరి చేలో తిరిగినా మా పొలంలో పడి మేస్తుందని కొట్లాట పెట్టుకోవడానికైనా దాన్ని తీసు కొచ్చి ఇంటి ముందు నెలబెట్టి పంచాయితీ పెట్టించేవా రని ఘంటాలమ్మకు తెలుసు. ఊర్లో ఎవరికీ ఆవు దొరి కుండదని అర్థమైంది. చేల విషయమైన పాడిగేదెల విషయమైనా మెతక మనిషైన రాముడితో ఎవరూ గొడవపడరు. దానికితోడు రాముడు ఘంటాలమ్మ కొడుకని తెలిసి అసలెవ్వరు రాముడి జోలికే వెళ్ళరు.

అలాగని ఘంటాలమ్మ గయ్యాలి కాదు... ఘంటా లమ్మ బొంగురు గొంతు, గంభీరమైన నల్లని రూపు, ఆమె మాటల్లోని మంచితనం, నిజాయితీ అందర్నీ అంత దూరంలో నిలబెడతాయి. తలవంచుకొని ఆమె మాటలు వినేటట్లు చేస్తాయి. ఊర్లో ఎవరైనా తాగొచ్చి భార్యను కొడుతున్నారని చెబితే నిమిషాల్లో ఆ కబురు ఘంటాలమ్మకు చేరుతుంది. ఘల్లుఘల్లుమని ఆమె నడుస్తూ వస్తుంది. ఆ సవ్వడికే గొడవ సద్దుమణిగి పోతుంది. వాళ్ళను మాటల్లో పెట్టి ఘంటాలమ్మ ఏదో శాస్త్రం చెప్పినట్లో పిట్టకథలు చెప్పినట్లో పెద్దలన్న మాటలు చెప్పినట్లో చెప్పి చురకలంటిస్తుంది. వాళ్ళ బాధ్యతలను గుర్తు చేస్తుంది. వాళ్ళు చేస్తున్న పను లను నిలదీస్తుంటుంది. ఒక్కోసారి ప్రత్యక్షంగానే తిట్టి వస్తుంది. ఎవ్వరూ మా సొంత విషయాలు నీకెందు కని గానీ మాకు తెలుసులే నీవు వెళ్ళు అనిగానీ అనరు. ''గట్లనే పెద్దవ్వా...'' ''మంచిది అత్తమ్మా....'' ''నిజమే ఘంటాలమ్మ....'' ''సరేలే ఘంటాలమ్మ''

## నిద్ర పట్టని రాత్రి

కవిత




చెట్టంత మనిషికి
కంటి రెప్పలాకుల సందు
గుబురులోనుంచి
ఎప్పుడెగిరి పోతుందో
నిద్ర పిట్ట..
ఇక రాత్రంతా ఎదురుగా
అగాధమంత ఆకాశం.

ఏనాటివో! ఎరిగివున్న పలుముఖాలు
వివిధ రసావేశ భంగిమల్లో
ఇలా పలకరించి
అలా మలిగిపోతూ...

ఏ యే వేళల్లోనో చదివినప్పుడు
అక్షర సంపుటుల పుటలుగా
అతుక్కుని
మనస్సులో మిగిలిపోయిన
వాక్య విన్యాసాలు
అలసాలసంగా స్పృశించి
మళ్ళిపోతూ..

పద్యాల గొలుసు లంకెలు
విడిపోయినప్పటి బహు పాతక్షణాలు
గుత్తులుగుత్తులుగా పళిమళిస్తూ
జ్ఞాపకాల వాన జడిలో
రాలి చక్కాపోతూ..

అంతలో..
రేరాణిపూల సుతారపు
వాసనాశ్రుతులు,
కలవరాలను భరించే
బాధాతప్త రుతులు,
వేటి వేటిని అనుగ్రహిస్తాయో
యెరుకేదీ!

చెట్టంత మనిషికి
శయ్యపై అశాంతి.
గంటలు వినిపించే గోడగడియారం
కాలాన్ని కొలిచి
పారబోస్తూ..

కిటికీలో ఎండపొడ
అభ్రకపు ధూళిలాగ
ఆవరించే వేళకి
నిద్రపిట్ట
కంటి రెప్పలాకులసందు
గుబురులోకి చేరుకోవచ్చు.

చెట్టంత మనిషి శరీరాన్ని
వీడని మబ్బు.. మసక..
వీధి తలుపుగంట మోగితే
ఎవరో తలుపు తీస్తారు..
భళ్ళున గదినిండా
వరదంత వెలుగు,
పగటి సందడి..

– ఇంద్రగంటి శ్రీకాంశర్మ

అంటూ ఉంటారు.

పెళ్ళొచ్చినా పేరంటమొచ్చినా... పెద్దమనిషైనా చూలింతైనా... బాలింతైనా... ప్రతీ శుభాశుభాలకు ఘంటాలమ్మ సలహా సంప్రదింపులు ఉండాల్సిందే... ఘల్లుఘల్లుమంటూ నడుస్తూ ఆమె కడియాల సవ్వడులు ఆమె బొంగురు స్వరం అక్కడ వినిపించాల్సిందే...

ఎవ్వరూ కంటిమీద కునుకు తీయకుండానే ఆ రాత్రి తెల్లవారింది.. పొద్దైనా పొడవకముందే ఘంటాలమ్మ చుట్టుపక్కల వాళ్ళందర్నీ నిద్ర లేపింది.

''అయ్యా... ఎంకటేసు... మల్లేసు.. రాజన్న మేతకు బోయిన మా కొత్తావు మళ్ళీ తిరిగిరాలే.... బర్లుగాసే నారిగాడు కళ్ళు గప్పి అది ఏ చేల్లో బడ్డదో... ఏ దొరకు కోపం వచ్చి దాన్ని ఏం జేసింఁడ్రో... మన గొల్లోడో... కాపోడో అయితే భద్రంగా తీసుకొస్తరు... ఇంగెవల్లన్నా అయితే మీ ఆవు మా చేల్లో బడ్తదా అని కొట్లాడి ఇచ్చేస్తరు... అది ఏ కామందు కండ్ల బడ్డదో... ఎవడు కట్టేసుకున్నడో... గరీబ్‌గాడు బతికేటందుకు... ఇంగో పసువును గొనుకున్నడు అనుకుంటడా... వీడి బతుక్కి ఇంకో పెయ్య కావాల్సి వచ్చిందా అని కండ్లలో నిప్పులు బోసుకుంటరు.. కావాల్సుకొనే కొట్టంలో కట్టేసుకుంటరు... జర లేంకులాడుండ్రి బిడ్డా... ల్యాగదూడ అంబా... అంబా... అని అనుకుంటూ ఒకటే అరుస్తుంది.. మా రాముడు నిద్రబోకుంట పొద్దంతా దానిసుట్టూ తిరిగి ఇప్పుడే అవునెతకనీకి బోయిండు...'' ఘంటాలమ్మ వీరయ్యకీ మల్లేష్‌కీ అందరికీ చెప్పిందే చెప్పుకుంటూ హడావుడి చేసింది. అందరూ తమ సొంత పాడి ఆవు పోయినట్లుగా బాధపడ్తూ వెతకసాగారు. కష్టమొచ్చినా... సుఖమొచ్చినా పంచుకునే పల్లెజనం లేగ దూడ కంటి నుండి కారుతున్న నీటికి, రాముడి దుఃఖానికి కరిగిపోయి కాళ్ళరిగేలా తిరిగారు. మధ్యాహ్నం మూడైంది. అందరూ వట్టి చేతులతో ఇల్లు చేరారు.

పాలసీసాతో దూడకు పాలు పట్టించి తిండి తినకుండా రాముడు మళ్ళీ ముడుచుకుపడుకున్నాడు.

''అయ్యా... రాముడా లేరా లేచి ఒక బుక్క అన్నం తిను బిడ్డా...'' ఘంటాలమ్మ గడ్డం పట్టుకొని బతిమిలాడింది.

''నేను తినను పోమ్మా...'' కసిరాడు రాముడు.

''అయ్యో గిదేమి అన్యాలం కొడుకో... నడుమ నేనేం జేసిన నా మీద కోపం చేస్తవు...''

''అవ్... నన్ను గిట్ల మంచిగ సదివిపించుంటే నేను టక్కు గిక్కేసుకొని సర్కారు నౌకరుజేసుకునేటోడ్ని.. గింతమందితోని గిన్ని బాతలేస్తవు... అందరికీ మంచిసెడు జెప్తవు గానీ నీ కొడుకుల మంచిగా సదివిపిచ్చాలని ఎందుకనిపించలే...'' నిలదీశాడు రాముడు.

''ఎందుకనిపించలేదురా... నువ్వు ఆరోది సదువుతుండంగనే మీ అయ్య సచ్చిండు. ఏడ్చుకుంటున్న నన్ను బట్టుకొని కూసోని నువ్వే బడికిబొమ్మనా బోకపోతివి... ఒక తీరుగ కొట్టినా నిన్ను నేను... ఆనాడేమో బడికి బోకుంట నకరాలు జేసినవ్ ఈనాడేమో నన్నే తప్పుపడ్తన్నవ్....''

''గవన్నీ నాకు తెల్వదు నువ్వు నచ్చ చెప్పో బతిమాలో ఎట్లన్నజేసి బడికి బంపనుండే. ఈ దినం జూడు గిట్ల కొట్టం ఊడ్సుకుంటూ, బర్లకు కుడితిపెట్టుకుంటూ, గడ్డి మోసుకొచ్చుకుంటూ, పాలమ్ముకుంటూ గిదేగదా బతుకు.. ఏంది నాకీ కస్టాలు.. దాణధర చూస్తే కొండెక్కి గూసునే తల్లికి పెళ్ళాం పిల్లలకు తిండి పెట్టుడు కంటే గొడ్లకింత ఏయ్యగల్గుతనో లేదో అని రంధిబడుడు ఎక్కువైంది. అయిన సుత ఓర్సుకొని ఎట్లోకట్ల బతుకులు ఎల్లదీస్తున్నం... కిందమీద పడి ఒగ ఆవు కొంటే, గీ గరీబ్‌గాని ఇంటికి మళ్ళీ రాను దానికి గూడ అలసైపోయిన్నా... నేనేం పాపం చేసినగా లేగదూడ జూడు ఎట్ల అరుస్తుందో...? కొత్తావు మనకోసం పాలిచ్చినా ఇయ్యకున్నా పర్వాలే... దాని బిడ్డకోసమైనా తిరిగి రావాలే గదమ్మా... నా అప్పుల కోసం కాదు... నా భార్య పుస్తెల తాడు కోసం కాదు.. నాకు దాని సొమ్మేం వద్దు... దాని బిడ్డ కోసం అది వస్తే చాలు...'' రాముడు చొక్కాతో కళ్ళు తుడ్చుకున్నాడు.

''అయ్యా... జర ధైర్నంగుండు... ఇగో రాజేశ్వరీ...! రాముడికింత చాయి గాసి పోయి... ఆడు మస్తు పరేషానైతాండు... నేనిప్పుడే గాడిదాక బోయొస్తా...'' నులక మంచం మీద బోర్లా పడుకొని రాముడు దుఃఖపడ్తూనే ఉన్నాడు.... ఘల్లుఘల్లుమంటున్న ఘంటాలమ్మ కడియాలందెల శబ్ధాలు చిన్నవవుతూ దూరంగా సాగిపోయాయి..

గంటైంది... రెండు గంటలైంది.. ముడుచుకుని పడుకున్న రాముడు తన దుఃఖంలో తానున్నాడు... రాజేశ్వరి ఇచ్చిన టీ తాగనే లేదు.. అంతలోనే రాముడు విసురుగా లేచాడు.

''ఓ మల్లేషన్నా.. ఓ రాజన్న... అందరూ ఇటు రాండ్రి..'' పిలిచాడు రాముడు పెద్ద గొంతుతో ''మా అమ్మేడికి బోయిందో తెల్వదు... నేను గీ రెండు బర్లను అమ్మేస్తున్న.. ఎవరికన్నా ఇష్టముంటే కొనుకోండ్రి...'' గట్టిగా చెప్పాడు.

''ఇదేందయ్యో.. గిట్లనబడ్తివి.. ఉండు ముందు అత్తమ్మను రానీ...'' రాజేశ్వరి లబలబలాడింది.

''నువ్వురుకోయే...'' కసిరాడు రాముడు.

''అరే పిస్సోడివా ఏంది... కస్టమొస్తే తట్టుకొని నిలబడాలే గాని ఇదేంద్రో... బర్లమ్ముతా.. ఇల్లమ్ముతా అంటవ్.. అమ్మి ఏం తింటవ్‌రా....'' రాజన్న నచ్చచెప్పబోయాడు.

''ఏమైనా తింటా కాక... గీడనే ఉండి పొలం పనికి పోతా... కాకుంటే పట్నం బోయి కైకిల్ జేసుకుంటా... గీ బర్ల గోల నాకొద్దు... గీ రాజేశ్వరిని కట్టుకున్నానే గాని, దాని వంటిమీద బంగారం వలుసుకొని కుదవ పెట్టుకునుడో అమ్ముకునుడో గానీ దానికి ఒక మంచి చీరన్నా కొనలే... పిల్లగాండ్లకు ఈనాటి దాంక మంచి చెప్పులు బట్టలు ఏమి ఏర్పాటు చేయలే... ఛీ ఎందుకీ బతుకు.. మీదకెల్లి కొత్తగొన్నావు పోయే.... పెండ్లాం మెడలో తాడు బోయే.. అప్పులే మిగిలే... ఈ బతుకు నాకొద్దు...''

''ఒరేయ్ రాముడు... ఇంటింటికి మంటి పొయ్యి.. నువ్వు సెప్పుకుంటున్నవు.. మేము జెప్పుకుంటలేం.. ఊకే పరేషాన్ గాకు... అన్నీ అవే సక్కబడతయి గానీ జర గమ్మునుండు...''

''లేదు... ఇగ నాతోని గాదు... ఇగ ఈ బర్లమ్మేడే...'' రాముడు దుఃఖపడుతూ అంటూనే ఉన్నాడు.

ఇంతలో ''అంబా.... అంబా...'' అంటూ అరుపు వినపడింది. దూరాన ఘంటాలమ్మ కొత్తావును తోలుకొస్తూ కనపడింది. ఒక ఉదుటున రాముడు పరుగెత్తుకొని ఎదురెళ్ళాడు. అంబారి ఏనుగును తీసుకొని శ్రీ మహాలక్ష్మిలా చేతులో తాడు పట్టుకొని ముందు ఘంటాలమ్మ వెనుక ''అంబా... అంబా...'' అంటూ ఆవు అందరూ సంతోషంగా ఘంటాలమ్మను సమీపించారు.

''ఏడ దొరికిందమ్మా... కొత్తావు ఎవరికి దొరకలే.. నీకే దొరికిందమ్మా...నువ్వు అమ్మవు గావు... అమ్మతల్లివి...'' ముఖం చాటంత చేసుకొని రాముడు గంతులేశాడు సంబరంగా.

తేలిక పడ్డ గుండెతో రాజేశ్వరి సంతోషంగా లేగ దూడ కట్లు విప్పింది. అది చిందులు వేస్తూ ఆవు చుట్టూ తిరిగింది. ఆవు ఆత్రంగా దాని వల్లు నాకింది. దూడ సంబరంగా పాలుకుడిచింది. రాముడు ఆవు వంక దూడవంక చూసుకుంటూ ఆప్యాయంగా దాని వల్లు నిమరసాగాడు. పదేపదే వాటి వంక పులకరింతగా చూసుకుంటున్నాడు.

దుఃఖం మరిచి కొత్తావును లేగదూడను మురిపెంగ చూసుకుంటున్న కొడుకు వంక చూసుకొని తృప్తిగా నవ్వుకుంది ఘంటాలమ్మ. గాబుదెగ్గరికి వెళ్ళి బోసి పాదాలను కడుక్కొని ఘంటాలమ్మ ఇంట్లోకి నడిచింది. ఇదివరకులా ఘల్లుఘల్లుమనే శబ్ధాలతో కాదు. ఇపుడామె పాదాలు మూగబోయాయి మరి.

*

## మా అమ్మే...నా గ్లామర్ సీక్రెట్...



హీరోయిన్ల గ్లామర్ రహస్యాలు రకరకాలుగా ఉండొచ్చు. కానీ, ఇలియానా మాత్రం తన గ్లామర్ రహస్యం తన తల్లేనంటోంది! తల్లికీ, గ్లామర్‌కి లింకేమిటి? అని ఆశ్చర్యపోకండి. సంబంధం ఉంది. అదే విషయాన్ని ఇలియాన ఇటీవల చెప్పుకొచ్చింది. ''తాను ఏం తినాలో, ఏఏ సినిమాల్లో నటించాలో, ఎప్పుడు నిద్రపోవాలో, ఎంత సేపు నిద్రపోవాలో ఏఏ ఎక్సర్‌సైజులు చేయాలో ఇలాంటివి అన్నీ ఇలియనా తల్లి దగ్గరుండి చూసుకుంటుందట! ఈ విషయాలేవీ నేను పట్టించుకోను. అందుకే ఇంత గ్లామర్‌గా ఉంటాను అని అంటోంది. ఇంకేం హీరోయిన్లు అందరూ ఇదే బాటలో నడిస్తే సరి! గ్లామర్‌లో ఇలియానాను మించిపోవచ్చు!